పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఆర్వి నగర్ నుండి పాలగడ్డ వరకు మంజూరైన రహదారి పనులు ప్రారంభించేది ఎప్పుడు?

## ప్రజల కష్టాలు తీరేది ఎప్పుడు?

## గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్12:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని ఆర్వి నగర్ నుంచి పాలగెడ్డ వరకు జనవరి లోపు నూతనంగా బీటీ రోడ్డు పనులు చేపట్టకపోతే రోడ్డు నిర్బంధం చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ హెచ్చరించారు.జీకే వీధి మండలం ఆర్వి నగర్ లంకపాకల మీదుగా సీలేరు వెళ్లే రహదారిని నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా బోనంగి. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఆర్వి నగర్ నుంచి పాలగెడ్డ వరకు రహదారి అస్తవ్యస్తంగా తయారయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 8వ తేదీన సంభవించిన వరదలకు లంక పాకలు,సపర్ల,దారకొండ ఘాట్ రోడ్లో రహదారులు కొట్టుకుపోయి అద్వాన స్థితిగా తయారయ్యాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి నూతనంగా రహదారి నిర్మాణానికి 33 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.నవంబర్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి డిసెంబర్ నెలలో పనులు చేపడతామని పత్రికా ముఖంగా ప్రకటించిన అధికారులు నేటి వరకు ఆ దిశగా పనులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు.అధికారులు జనవరిలోపు బీటీ రోడ్డు పనులు పూర్తి చేయకపోతే జీ.కే విధి మండల చుట్టుపక్కల 30 గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రజలు బాధలు కష్టాలు అధికారులకు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు రహదారి స్థితిగతులపై స్పందించకపోవడం విచారకరమన్నారు. రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐటిడిపిఓ అభిషేక్ చర్యలు చేపట్టకపోతే 30 గ్రాముల ప్రజలతో రోడ్లో స్తంభింపజేసి వంట వార్పు కార్యక్రమం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు,గిరిజన సంఘ జిల్లా నాయకులు గడుతూరి సత్యనారాయణ,సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో టూరిజం పాలసీ కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు






● రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 12:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో టూరిజం పాలసీ కౌన్సిల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇండస్ట్రియల్ పాలసీ మాదిరిగానే టూరిజం పాలసీ ఏర్పాటు చేస్తే జిల్లా స్థాయిలో ప్రతి నెల సమీక్షించాలని సూచించారు. అమరావతిలో నిర్వహిస్తున్న రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి గురువారం తీసుకొని వెళ్లారు. గిరిజన ప్రాంతంలో ఎల్ టి ఆర్ చట్టం వలన ప్రైవేటు వ్యక్తులు రావడానికి అవకాశం లేదన్నారు. జిల్లాలో ఏపీటీడీసీ మాత్రమే పర్యాటక కార్యకలాపాలను, ఆతిధ్యరంగంలో పర్యాటకులకు సేవలందిస్తున్నారని తెలిపారు. టూరిజం కౌన్సిల్ ఏర్పాటు చేస్తే గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయి అన్నారు. పోలీస్ యంత్రాంగం జిల్లా స్థాయి అధికారులతో మారుమూల అటవీ ప్రాంతాలలో గంజాయి నిర్మూలనకు చర్యలు చేపట్టామన్నారు. మండల స్థాయిలోనూ గ్రామస్థాయిలోనూ జిల్లా స్థాయిలోను గంజాయి వలన ఏర్పడే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలను మరింత చైతన్యవంతులు చేసి గంజాయి రహితంగా జిల్లాను తీర్చుదిద్దుతామన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు అందించటానికి మొబైల్ ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మరిన్ని ఆధర్ కిట్లు అవసరం ఉందని చెప్పారు. జిల్లా కలెక్టర్ చేసిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.





## అత్యంత వైభవంగా తిరుమంగైయాళ్వార్ తిరునక్షత్రం పూజ

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 12 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో శ్రీ స్వామివారి శ్రీ తిరుమంగైయాళ్వార్ తిరునక్షత్రంలో బాగంగా గురువారం ఆలయ%శీ% ఆస్థాన మండపములో తిరుమంగైయాళ్వార్ తిరునక్షత్రం పూజ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ వారు అత్యంత వైభవంగా జరిపించారు. ఈ పూజలు శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో తేది. 09.12.2024 నుండి తేది.13.12.2024 వరకు జరుగుతాయని తెలిపారు.

# నేటి నుండి రెవన్యూ సదస్సులు

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ



**పాడేరు,పెన్ పవర్ డిసెంబరు 12:** ఈనెల 13 వ తేదీ నుండి జనవరి 10 వతేదీ.వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లాలోని 22 మండలాల్లో 2.969 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామ సభలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారన్నారు.

భూ సమస్యలు, మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. డివిజన్ స్థాయిలోను,జిల్లా స్థాయిలోను బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామస్థాయిలో స్వీకరించిన ఫిర్యాదులను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. తాహశీల్దారులు, మండల సర్వేయర్లు, వి.ఆర్.ఓలు ఆర్.ఐ.లు ఇతర రెవెన్యూ సిబ్బంది,అటవీ శాఖ అధికారులు రెవెన్యూ సదస్సులకు హాజరు కావాలన్నారు.జిల్లా స్థాయి అధికారులు రెవెన్యూ సదస్సులలో పాల్గొంటారని పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్ నియమించడం జరిగిందన్నారు. మొత్తం రెవెన్యూ సదస్సులను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షింస్తారని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మ్యుటేషన్లకు ఎటువంటి ఫీజులు, డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులకు హాజరై భూ సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు.

## కొండవాలు ప్రాంతాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు



**గోపాలపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 12 :** జీవీఎంసీ 91వ వార్డు, గోపాలపట్నం, రామకృష్ణనగర్ కొండవాలు ప్రాంతంలో వర్షాలకు దెబ్బతిన్న ఏరియాను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు పర్యటించారు. భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న రిటర్నింగ్ వాల్ పనులను పరిశీలించి, వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గణబాబుతోపాటు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

# వై.సీ.పీ.కి. మరో బిగ్ షాక్,

అవంతి శ్రీనివాస్ మాజీమంత్రి కామెంట్స్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం డిసెంబర్ 12** :వైసీపీకి,పార్టీ సభ్యత్వానికి,భీమిలి నియోజక వర్గం సమన్వయకర్త పదవికి రాజీనామా చేసిన అవంతి శ్రీనివాస్ రాజకీయాలతో కుటుంబానికి కూడా దూరంగానే ఉన్నాను వ్యక్తిగత కారణాల దృష్ట్యా కారణాల రాజీనామా చేస్తున్నాను కొం తకాలం రాజకీయాలకు దూరంగా ఉంటాను ఎవరి మీద విమర్శలు చేయాల్సిన అవసరం లేదు రాజకీయాల్లోకి ప్రజాసేవ చేద్దామని వచ్చా ను సేవ చేశాను సంపాదించాలని ఆలోచన ఏనాడు లేదు భీమిలి నియోజక వర్గంలో ప్రజల కు సేవ చేసిన ప్రతి ఇంటిని టచ్ చేశాను నిస్వా ర్థంగా ప్రజలకు సేవ చేశాను ప్రజా తీర్పును ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉంది ఎవరు మీద నెపం నెట్టాల్సిన అవసరం లేదు రాజధాని చెప్పిన ప్రజలకు అనేక పథకాలు ఇచ్చిన అభి వృద్ధి చేసిన ఎందుకు ఇలా జరిగిందనేది విశ్లే షణ చేసుకోవాల్సిన అవసరం ఉంది స్థానికంగా ఉన్న వారిని కాకుండా పైన ఉన్న వారిని చూసి నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నాను నా హయంలో నేనె లాంటి అవినీతి చెయ్యలేదు అవి నీతిని ప్రోత్సహించలేదు ఈ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం పాటు సమయం ఇవ్వాలి వారి ఆరు నెలల నుంచి ఆందోళన నిరసనలు అంటే కార్యకర్తలు నేతలు ఇబ్బంది పడతారు వైసిపి హయాంలో కార్యకర్తలు నేతలు ఇబ్బం దులు పడ్డారు అంతా వాలంటీర్నే నడిపించారు కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వకుండా ఇప్పు డు నేతలు అందరిని ఒకసారి రోడ్డు ఎక్కండి అంటే ఎంతవరకు సమంజసం బ్రిటిష్ వారు నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ఇంప్లిమెంట్ చేసే విధంగా అక్కడ నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ధర్నాలు చేయండి సమంజసం కాదు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మాట నిజం రాష్ట్రం విడిపోయిన తర్వాత, తెలంగాణలో స్థిరమైన ప్రభుత్వం ఉంది కాబట్టి అభివృద్ధి చెందింది మ న రాష్ట్రం అభివృద్ధి చెందలేక పోయింది ఎమ్మె ల్యేలు కావచ్చు సీ.ఎం.లు కావచ్చు ఎన్నికల ముందు ఒక ఆకాంక్షిస్తం ఆ సీట్లోకి వచ్చినత ర్వాత ఆకాంక్షలు నెర వేర్చకపోతే ఇబ్బందులు వస్తాయని అన్నారు

# ఇంజక్షన్ లేక నాటువైద్యమా

- రెండునెలలచిన్నారిమృతి
- చింతపల్లి మండలం మామిడిపల్లిలో విషాదం





**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 12:-** చింతపల్లి మండలంకొత్తపాలెం పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలకు టీకా వ్యాక్సిన్ ఇంజక్షన్స్ ఆశ వర్కర్ ఆధ్వర్యంలో సచివాలయం ఏఎన్ఎం టీకాలు వేశారు
అందులో ఒక రెండు నెలల 14 రోజుల చిన్నారికి బుధవారం ఉదయం వ్యాక్సిన్ టీకా ఇంజక్షన్ చేసిన తర్వాత విపరీతమైన జ్వరం మొదలైంది
దీంతో తల్లిదండ్రులు ఏ ఎన్ ఎం కు ఫోన్ చేయగా పర్వాలేదు ఏమి కాదు అలానే ఉంటుంది అని చెప్పారు చిన్నారి యొక్క బాధ చూడలేక గిరిజన ప్రాంతంలో తాత్కాలిక వైద్యం కొరకు నాటు వైద్యున్ని సంప్రదించారునాటు వైద్యుడు వనమూలికలతో కొంత వైద్యం చేసినట్లు తెలుస్తుంది, దీంతో చిన్నారికి శ్వాస ఆడక పోవడంతో, చింతపల్లి ఏరియా హాస్పిటల్ కి తీసుకుని వెళ్లారు. అక్కడ వైద్యులు సకల ప్రయత్నాలు చేశారు. కానీ చిన్నారి శ్వాస విడిచింది. దీంతో మామిడిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.
గ్రామంలో చిన్నారి ఇంజక్షన్ వలన మృతి చెందిందా లేదా నాటు వైద్యం వలన మృతి చెందిందా అని ఆందోళన చెందుతున్నారు.
దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి దేనివలన మృతిచెందిందో చెప్పవలసిన అవసరంఉంది.
చిన్నారి మృతితో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శులతో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం :-

- ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు.





**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 12**
మండలంలోని పంచాయతీల పరిధిలోని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు ప్రజా ప్రతినిధులు, మండల పరిధి అధికారులు కృషి చేయాలని స్థానిక ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రజల సృష్టిత అభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు తొమ్మిది లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రజలందరికీ పూర్తిస్థాయిలో త్రాగునీరు విద్య వైద్యం సదుపాయాలు అందించాలన్నారు. ప్రజలు ఆర్థికంగా ఎదుగుదల సాధించేందుకు సహాయపడాలని కోరారు ఈ సదుపాయాలు ప్రజలందరికీ కల్పించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లు ఎం .పి .హెచ్ ఈవో. స్వామి, పంచాయితీ రాజ్ ఏ. ఈ .ఈ బాలకిషోర్, ఆర్ . డబ్ల్యూ. ఏ.ఈ.ఈ కళ్యాణ్ రామ్, సిడిపిఓ జీవీ రమణ వైద్యం తాగునీరు బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రామలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీ, సర్పంచులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో జీవిత ఖైదు

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్ డిసెంబర్ 12 :** విజయనగరం 1 వ పట్టణం పోలీసు స్టేషనులో 2024 సంవత్సరంలో నమోదైన హత్య మరి యు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితుడైన విజయనగరం పట్టణం ఎరుకులపేట జొన్నగుడ్డి కి చెందిన వారణాసి సూర్యనారాయణ (42సం. లు)కు విజయనగరం ఎస్సీ మరియు ఎస్టీ కోర్టు కోర్టు జడ్జి శ్రీ బి.అప్పలస్వామి జీవితఖైదు మరి యు రూ.1,000/-లు జరిమాన విధిస్తూ డిశంబ రు 12న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం పట్టణం, ఎరుకులపేట జొన్నగుడ్డి ప్రాంతానికి చెందిన వారణాసి సూర్య నారాయణ (42 సం.లు) అనే వ్యక్తి అదే ప్రాంతా నికి చెందిన కామేశ్వరి అనే ఆమెను కులాంతర వివాహం చేసుకొని జీవనం సాగించారు. వారికి ఒక పాప జన్మించినట్లు, కొన్నాళ్ళు కలిసి ఉన్న తరువాత తన భర్త మద్యానికి బానిసై త్రాగి వ చ్చి ఆమెను అనుమానిస్తూ,శారీరకంగా మాన శికంగా వేధిస్తున్నందున తన బిడ్డతో కలిసి వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. ఇదిలా ఉండగా మే15 2024 తేది రాత్రి తన తండ్రి మద్యం మ త్తులో ఇంటికి వచ్చి తన తల్లిపై కత్తితో దాడి చేసి గాయపరచగా విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చెయ్యగా, హత్యా యత్నం మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసారు. తరువాత తన తల్లి ఆసుప త్రిలో చికిత్స పొందుతూ మరణించగా హత్య నేరం క్రింద విజయనగరం 1వ పట్టణ పోలీసు లు కేసు నమోదు చేశారు. ఈ కేసులో అప్పటి విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నింది తుడు వారణాసి సూర్యనారాయణ పై నేరం రుజువు కావడంతో విజయనగరం ఎస్సీ మరి యు ఎస్టీ కోర్టు జడ్జి బి.అప్పలస్వామి జీవిత ఖైదు మరియు రూ.1000/-ల జరిమానా విధి స్తూ తీర్పు వెల్లడించారన్నారు.ఈ కేసులో నింది తుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీ సువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శైలజ వాదనలు వినిపించగా, ప్రస్తుత విజయ నగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షణలో కోర్టు ఆదేశాల కానిస్టేబులు త్రిమూర్తులు సాక్షు లను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్షపడే విధం గా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసి క్యూషన్ అధికారులను, కోర్టు లైజన్ ఆఫీసరు మల్లేశ్వరరావులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

## బుద్ధ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన





దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 12** :రైల్వే న్యూ కాలనీ రెసిడెన్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుద్ధ ధ్యాన మందిరంను విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కె.ఎమ్. హై స్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు ఈ సంద ర్భంగా అసోసియేషన్ ఏర్పాటు చేసిన బుద్దుని విగ్రహం ప్రారంభించారు.ఈ సందర్భంగా అసోసి యేషన్ వారు చేపట్టిన మంచి కార్యక్రమాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి అజ్ఞానా నికి, కష్టాలకి కారణాల్ని , వాటి నుంచి విముక్తి పొందడానికి మార్గాన్ని తెలుసుకున్న మహనీ యుడు బుద్ధుడు అని అన్నారు.శాంతియుత సమాజానికి బాటలు వేసిన ఆయన బోధనలు పట్ల ప్రపంచం ఆకర్షితులు అయ్యిందని అన్నా రు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లీలావ తి, కూటమి సీనియర్ నాయకులుఅక్కిరెడ్డి జగదీష్, కూటమి అధ్యక్షులు రమణారావు, గురు గోవింద్,నాగమణి, వాకింగ్ అసోసియేష న్ కమిటీ, స్థానిక ప్రజలు,జనసేన పార్టీ నేతలు మద్రివేముల శ్రీనివాస్,అలేఖ్య, రాజు పాల్గొన్నా రు.



## ఉచిత ఇసుక మామ్ముళ్ళు ఇచ్చి తవ్వకాలు,





- బహిరంగ చెప్పుకుంటున్న ఇసుకాసురులు
- ఊల్టా చట్టానికి తూట్లు
- ఉచిత ఇసుక నిభందనులకు ఉక్కుపాతర
- శారదా నది పరి వాహక ప్రాంతానికి పోంచి ఉన్న ముప్పు
- పోలీసు రెవెన్యూ అధికారులకు మామ్ముళ్ళు ఇచ్చి తవ్వకాలు చేపాడుతున్నామని బహిరంగ చెప్పుకుంటున్న, ఇసుకాసురులు

**పెన్ పవర్, డిసెంబర్ 12** :ఉచిత ఇసుక నిభందనులకు పాతర వేస్తు ఊల్టా చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘించి శారదా పరివాహక ప్రాంతాన్ని నాశనం చేస్తు పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అదికారులు,మామ్ముళ్ళు ఇస్తున్నట్లు ఇసుకాసురు బహిరంగాగానే చేప్పు కుంటున్నారని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గస భ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు, గురువారం తామారబ్బ తెనుగుబూడి వెంకట రాజుపురం తిమిరాం వేచలం బోయిల కింతాడ గ్రామాల్లో శారదా నదిలో ఇసుక తవ్వకాలు చేపాడుతు న్న ప్రాంతాల్లో పరిశీలించి మాట్లాడారు, అనంత రం ఆయన మాట్లాడారు, ఉచిత ఇసుక విదా నం సక్రమంగా అమలు కావడం లేదన్నారు కోంతమంది అదికారులకు, కాసులు వర్షం కురి పిస్తుందని ఆరోపించారు, ప్రతి నేల అదికారుల కు 15 వేలు 20 వేలు వరకు అదికారులకు ముడుపులు ఇస్తున్న ఇసుకా సురులు బహిరం గంగానే చేబుతున్నారని తెలిపారు,దింతో అది కార యంత్రాంగం పట్టి పట్ట నట్టు వ్యహరించడం తో ఇసుకాసురులు బరి తెగించి తవ్వకాలకు పూనుకుంటున్నారని తెలిపారు మండలం లోని ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితి మునుపు ఎన్నడు లెదన్నారు,ఇసుక ఇల్లులు నిర్మించుకున్న వారికి ప్రభుత్వ అవసారాలకు ఉపయోంచు కోవాలని, ప్రభుత్వ నిభందనులు పెట్టిందని తెలిపారు అంతే కాని ఇతర జిల్లా లకు మండలాకు తీసుకోని వెళ్ళాలని నిభందనులు లెవన్నారు అలా తీసుకోని వెళ్ళాలంటే ఎక్కడ నుండి ఎక్కడికి తీసుకు వెళ్తున్నారు ట్రాక్టర్ కు బోర్డు పెట్టి అదికారులు అనుమతి పోంది తీసుకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు, దేవరాపల్లి మండల కేంద్రానికి యస్ పి గారు వచ్చినప్పు డు అక్రమ ఇసుక పై ఉక్కు పాదం మోపుతా మని రాత్రి పూటలా ఇసుక తీసుకు వెళ్ళరాదని చేప్పారని తెలిపారు కాని దానికి బిన్నంగా ఇక్క డ జరుగుతుందని తెలిపారు ఉల్టా చట్టం ప్రకా రం ఇసుక తవ్వకాలు చేపట్టినప్పుడు ప్రోక్లైన్లు డ్రోజర్లు వాడ రాదని మీటార్ లోతుకు మిం చి తవ్వ రాదని నిభందనులు ఉన్నాయని విటికి పూర్తిగా వ్యతిరేకంగా జరుగుతుందని తెలిపా రు,లబ్దిదార్లు వేలాది రూపాయలు ఖర్చు చేసి ఇసుక కోనుకుంటున్నారని తెలిపారు,కోన్ని ర్యాంపుల్లో పంచాయతీ వేలం పాటలు నిర్వ హిస్తున్నారి తెలిపారు, అక్రమ ఇసుక తవ్వ కాలు అరి కట్టవలసిన అదికారులే కంచె చేను మేసినట్లు, వ్యహరించడంతో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని తెలిపారు,దీని వలన నది పరివాహక ప్రాంతంలో భూగర్భజలాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని వెంటనే ఉచిత ఇసుక నిభందనులు ప్రకారం తవ్వకాలు చేపాట్టాలని,లబ్దిదారులకు ఉచితంగా ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు రోడ్డు మద్యలో ట్రాక్టర్లు వెళ్ళినప్పుడు అతివేగంగా వెళ్ళడం ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నా రు మరి కోంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు చిన్న పిల్ల లు లైసెన్స్ లెని వారు సైతం ట్రాక్టర్లు నడుపు తున్నారని తెలిపారు దీనిపై పూర్తిగా అదికారు లు ద్రుష్టి పెట్టి చర్యలు చేపట్టాలని వెంకన్న డిమాండ్ చేశారు





## గిరిజనులకు అండగా... మనం సొసైటీ ఉండగా.



**చింతపల్లి పెన్ పవర్ ,డిసెంబర్ 12:** చింతపల్లి కి చెందిన మనం సేవా సొసైటీ సభ్యులు
గూడెం కొత్త వీధి మండలం భీమవరం గ్రామంలో నివసిస్తున్న వృద్ధులకు గురువారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనం సేవ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సొసైటీ ఆధ్వర్యంలో అనేకమంది నిరుపేదలైన గిరిజనులకు నిత్యవసర వస్తువులు, అన్నదానం, వస్త్ర దానం మరియు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు తెలిపారు ఇటువంటి మంచి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సేవా దృక్పథం కలిగి నిరుపేదలకు సేవ చేసే గుణం ఉన్నవారు తమతో కలిసి ఈ కార్యక్రమంలో పాలు పంపు పొందవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం సేవా సొసైటీ సభ్యులు పెదిరెడ్ల గౌతం, నరేంద్ర మహర్షి ,జస్వంత్, సతీష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఫైట్ ఎగనిస్ట్ డ్రగ్స్ సంకల్పం విద్యార్థులచే ప్రతిజ్ఞ





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 12. :**
విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఆదేశాల మేరకు గురువారం విజయనగరం పట్టణంలోని అయ్యాన్నపేట వద్ద గల ఎస్.కె డిగ్రీ %ఊ% పీ.జీ కాలేజ్, కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థిని, విద్యార్థులకు సంకల్పం ఫైట్ ఎగ నిస్ట్ డ్రగ్స్ అనే కార్యక్రమం ద్వారా యువతకి మాదక ద్రవ్యాలు అంటే ఏమిటి,మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్ధాలు ఏమిటి,శరీరంపై శారీరకం గా మానసికంగా ఏ విధంగా వాటి ప్రభావం ఉంటుంది,వాటి జోలికి వెళ్లకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ సేవించడం,డ్రగ్స్ ను కలిగి ఉండడం,డ్రగ్స్ అమ్మడం వంటి చేయడ ము వల్ల చట్టపరమైన చర్యలు గురించి,
వాటికి అలవాటు అయితే ఎటువంటి ట్రీట్మెంట్ తీసుకోవాలి, మాదకద్రవ్యాలు జోలికి వెళ్లకుండా ముందు జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివ రించడం జరిగింది.అంతేకాక అందరు విద్యా ర్థులకు పాంప్లెట్స్ బ్రోచర్స్ డిస్ట్రిబ్యూషన్ చేసి సంకల్పం ప్రతిజ్ఞ కూడా చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో 1 టౌన్ సి.ఐ ఎస్. శ్రీనివాస్ మరియు ఎస్ఐ ప్రసన్న కుమార్ %ఊ% సిబ్బంది పాల్గొనడం జరిగింది..అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మీద మరియు సైబర్ నేరాల పట్ల కూడా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది. సైబర్ నేరా లు అనగా జాబ్ ఫ్రాడ్స్ , మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, ఆన్లైన్ మోసాలు ఓటిపి ఫ్రాడ్స్, డిజి టల్ అరెస్టులు తదితర అంశాల గురించి విపులంగా వివరించడం జరిగింది.

# అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్‌లనుంచి లక్షల్లో వసూళ్లు!





- జోన్ 8..టౌన్ ప్లానింగ్‌ను బ్రష్టు పట్టిస్తున్న ప్లానింగ్ అధికారులు!
- అక్రమ యుసీలకు అధికారులు, ప్రజాప్రతినిధులే ప్రధాన సూత్రధారులు!
- బిల్డర్‌తో అధికారులు, రాజకీయనాయకులు రహస్య మంతాలు!
- ముడుపులు ముట్టడంతో యాక్షన్ తీసుకోలేదని ఆరోపణలు!
- స్మార్ట్‌గా తప్పించుకుంటున్న ఏసిపి రామలింగారెడ్డి!

**గోపాలపట్నం, పెన్‌పవర్, డిసెంబర్ 12 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, జోనేట్ పరిధిలో అక్రమ అనాథరైజ్డ్ కన్స్ట్రక్షన్(యుసి)లపై టౌన్‌ప్లానింగ్ అధికారులతో పాటు రాజకీయనాయకులదే పైచేయి. మూటలు ఇస్తే ఎన్ని అంతస్తులు అయినా నిర్మించుకోవచ్చు. అధికారులకు వాటా వెళ్ళితే ఇంకేముంది..చర్యలు తీసుకోవలసిన అధికారులు కళ్ళుండే కబోదిలా మారిపోతున్నారు. జోన్‌లో భారీగా జరుగుతున్న అవినీతి అక్రమ నిర్మాణాలపై జీవీఎంసీ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్, జోనల్ కమిషనర్ స్పందించకపోవటం వలన అధికారులపై ప్రజలు అసహనం ప్రదరిస్తున్నారు. నలుగురు నవ్వి పోదురు నాకేదిలే సిగ్గు అన్న చందంగా టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారం మారడంతో అక్రమ నిర్మాణదారులు ఫిర్యాదుదారులపై ఏమి చేసుకుంటారో.. చేసుకోండి.. మమ్మల్ని అధికారులు ఏమి చెయ్యలేరు..చర్యలు తీసుకోలేరు.. లంచాలతో కొనేశాం అన్నట్లుగా సవాళ్లు విసురుతున్నారు. ఈ వార్డు పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోయింది.ఈ జోన్‌లో బిల్డర్లు అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్‌లు 60 గజ్జాల నుండి 250 గజాలపై స్థలాలలో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా 5, ఆరు అంతస్తులు నిర్మించేస్తున్నారు. దీంతో ఇక్కడ ప్రజాప్రతినిధులకు టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి కాసుల వంటగా మారింది!

జోన్-8, జీవీఎంసీ 90వవార్డు, బుచ్చిరాజుపాలెం, కాకానినగర్, డోర్.నెం.58-21-6, సర్వేనెం.66/1ఏ1, బిఏ.నెం.1086/4668/బి/జెడ్8/బిఈఎమ్/2023 మరియు బిఏ.నెం.1086/4670/బి/జెడ్8/బిఈఎమ్/2023తో నిర్మిస్తున్న ఇండివిజ్యువల్ రెసిడెన్సియల్ బిల్డింగ్‌లు రెండు తీసుకున్న ఆన్‌లైన్ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారు. తీసుకున్న నిబంధనలు ప్రకారం స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్ ఫ్లోర్‌లకు పర్మిషన్ తీసుకొని, అక్రమంగా అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్(యుసీ)లు నిర్మాణం జరుగుతున్న పట్టించుకోకుండా స్థానిక ఓ చోట నాయకుడి పేరు చెప్పి, టౌన్ ప్లానింగ్ అధికారులు సరైనా నోటీసులు జారీ చేయకుండా గోడమీద పిల్లివాటంగా వ్యవహరిస్తున్నారు. కూల్చివేతలంటారా.. ఆల్రెడీ లక్షల్లో లంచాలు తీసుకున్నారు.. కాబట్టి కూల్చివేతల మాటే లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్‌లపై టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తే సమాధానం ఉండదు. అవినీతి అంతస్తులు నిర్మిస్తున్న వారికి ప్రోత్సహిస్తూ.. ఎవరికీ సమాధానం చెప్పనవసరం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బిల్డర్ అనుమతులు లేకుండా యూసీలు నిర్మించడమే కాకుండా రాజకీయ నాయకులకు, ప్లానింగ్ అధికారులతో రహస్య మంతనాలు జరిపి, భారీగా ముడుపులు ముట్టజెప్పడంతో ఒక అంతస్తూ కాదు.. ఏకంగా పక్కపక్కనే రెండు అనాధరైజ్డ్ అంతస్తులు నిర్మిస్తూ.. నన్ను అడిగేవాడు లేదని సవాలు విసుగుతున్నాడు!

పట్టణ ప్రణాళిక విభాగం నుంచి స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్ అంతస్తులకు ప్లాన్ తీసుకొని, తీసుకున్న ప్లాన్ ప్రకారం బిల్డింగ్‌లు కట్టలేదు సరికదా..అక్రమంగా మరొ రెండు అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్‌లు పక్కపక్కనే కడుతున్నారని, పత్రికల్లో కథనాలు వస్తున్నాయని, ఏసీపీని, టిపిఓ అడిగితే, నోటీసులు ఇచ్చామని, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంలోనే లంచాలు బాగానే తీసుకున్నారని అర్ధమని స్థానికులు ఆరోపిస్తున్నారు. లంచాలు తీసుకోబట్టే నోటీసులు ఇవ్వరు..చర్యలు తీసుకోరు.. బిల్డింగులకు నోటీసులు ఇచ్చిన తర్వాత వారం రోజులు సమాధానం ఇవ్వని పక్షంలో సెకండ్ నోటీస్ ఇచ్చి బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చట్టం చెపుతున్నప్పటికీ.. రెండో నోటీసిచ్చి కాలయాపన చేస్తూ.. బిల్డర్కు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మరోపక్క నోటీసులిచ్చామని తప్పుడు సమాచారమిచ్చి, మీడియాను పక్కదారి పట్టిస్తున్నారు. ఎందుకంటే అసలు వాళ్ళు నోటీసులు ఇవ్వరు.. ఒకవేళ ఇచ్చినా.. బిల్డింగ్ పై చర్యలు ఉండవు. లంచాలు తీసుకొని, దర్జాగా తప్పుడు సమాచారం ఇస్తూ.. అటు ఉన్నతాధికారులను ఇటు మీడియాను తప్పుదోవ పట్టిస్తూ.. అక్రమ యూసీలతో జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్‌లు కట్టించడంలో క్రింద వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ నుంచి పైన సిసిపి, డిసిపి, ఏసిపి వరకు, అలాగే చోటామోటా రాజకీయనాయకులు కూడా ఫుల్ గా కలెక్షన్లు చేసుకుంటున్నారని ప్రజల్లో ఆరోపణలు వెల్లువెత్తుతాయి. ఈ త్రోవలోనే గతంలో కూల్చిన అక్రమ నిర్మాణాలను, అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్‌ల నుంచి భారీగా లంచాలు తీసుకొని, యధావిధిగా కట్టించిన నిర్మాణాలు కోకొల్లలుగా ఉన్నాయని, ఇలాంటి నిర్మాణాలు వెనక ప్లానింగ్ అధికారుల అవినీతి కారణమని, అధికారులు అమ్ముడుపోయి.. పూర్తిగా అక్రమ, అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్(యుసీ)లకు వత్తాసు పలుకుతూ దగ్గరుండి కట్టిస్తున్నారు. ఈ జోన్‌లో టౌన్ ప్లానింగ్‌పై ఏసీబీ విచారణ జరిపితే, అవినీతిలో పాలుపంచుకున్న ఉద్యోగుల బాగోతం బట్టబయలు అవుతాయని ప్రజలు కోరుకుంటున్నారు!

ఈ విషయమై టౌన్ ప్లానింగ్ ఏసిపి రామలింగ రెడ్డిని వివరణ కోరగా కరవమంటే కప్పకు కోపం..విడవమంటే పాముకు కోపమని బదులిచ్చారు. దీనిబట్టి చూస్తే ఈ యుసీల వ్యవహారంలో స్థానిక రాజకీయనాయకుల పలుకుబడి పుష్కలంగా ఉన్నాయని ఏసిపి చెప్పకనే చెప్పారు! దీనిబట్టి చూస్తే పట్టణ ప్రణాళిక రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రజాప్రతినిధులు గుప్పెట్లో పెట్టి, చేతకాని ఏసీపీగా మిగిలిపోతారని పలువురు విమర్శిస్తున్నారు!

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన స్పీకర్




**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 12) :** నర్సీపట్నం మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో సమగ్ర రైతు సహకార సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు ఆయన సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి హాజరయ్యారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు రిబ్బన్ కట్ చేసి ఇఫ్కో సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమగ్ర రైతు సహకార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల కోసం రూ. 1 లక్ష విరాళాన్ని స్పీకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా
స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, ఏ కార్యక్రమమైనా పూర్తిగా పారదర్శకతతో నిర్వహించాలని అన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, అనకాపల్లి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. వెంకట్, కౌన్సిలర్ రాజులనాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, మండల ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు శివ, రెడ్డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## మేడూరు గ్రామంలో ఎన్ ఆర్ జె స్ నిధులతో సిసి రోడ్లు ప్రారంభం. :-

సర్పంచ్ చింతర్లసునీల్, వైస్ సర్పంచ్ ప్రసాదరావు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 12:** మండలంలోని లోతు గడ్డ పంచాయతీ మేడూరు గ్రామంలో, లోతు గడ్డ పంచాయతీ సర్పంచ్ చింతర్ల సునీల్ సిసి రోడ్ల నిర్మాణాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి ఆరు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి బోర్లు వంటివి వేయించడం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కార్యరూపం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ ప్రసాదురావు, వార్డు మెంబర్లు నీలమ్మ , లూథె, జనసేన నాయకులు వంతల రాజన్న కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి




విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) పి.సౌమ్యలత



జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడు తున్న పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాల విద్యార్థు లకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిం చేందుకు పాఠశాల ప్రాంగణంలో డిసెంబరు 12 న వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి అదనపు ఎస్పీ (పరిపాలన) పి.సౌమ్య లత ముఖ్య అతిధిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (పరిపాలన) పి.సౌమ్యలత మాట్లాడుతూ వి ద్యార్థుల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించా మన్నారు. విద్యార్థుల దంత,కంటి మరియు ఇతర వైద్య సమస్యలను నివారించుటకు వి ద్యార్థులకు ఆయా విభాగాల వైద్య నిపుణు లు పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ వైద్య పరీక్షల్లో కంటి, దంత మరియు ఇతర వైద్య సమస్యలను గుర్తించి, విద్యార్థులకు మందులను అందజేసా మన్నారు.విద్యార్థుల్లో గుర్తించిన ఆరోగ్య సమ స్యలను వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పౌష్టికాహారం, సమతుల్య ఆహారం ప్రా ముఖ్యతను వివరిస్తామని, కలర్ బ్లైండ్నెస్, కంట, దంత మరియు ఇతర వైద్య సమస్యలకు అవసరమైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తామని అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత అన్నారు.రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన వైద్య శిబిరంలో స్వామి కంటి ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు కంటికి సంబంధించి వై ద్య పరీక్షలను, ఇండియన్ దంత వైద్యశాల వై ద్యులు డా. బాలాజీ మురపాల దంత పరీక్షలు, వెంకటపద్మ ఆసుపత్రి వైద్యులు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలకు చెందిన 450 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రత్యేకంగా రిపో ర్టులను విద్యార్థుల తల్లిదండ్రులకు అంజేయ నున్నారు.

ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు ఎస్పీ జి.నాగే శ్వరరావు, రోటరీ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, సెక్రటరీ బి. నాగప్రసాద్, సభ్యులు జి.వీరభద్ర రావు, జి.బి.వి.రాజు, డి.శ్రీరామమూర్తి, వై.మస్తా నరావు, జగదీష్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, శ్రీనివాస రావు, ఆర్.రమేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ వర ప్రసాద్, హెచ్.ఎం. సంధ్య మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఈవో త్రినాధ రావు ఆధ్వర్యంలో..





### వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 12 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో జనవరి 10వ తేదీన జరగబోయే వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వహణాధికారి వెంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్, ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు, డిఇ హరి, ఏఈఓ రమణ మూర్తి, ఆనందకుమార్, పిల్లా శ్రీను, పర్యవేక్షణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఆలయం జరిగే వైదిక కార్యక్రమాలు మరియు విద్యుత్ దీపాలంకరణ, భక్తులకు మంచినీటి సరఫరా, సీసీ కెమెరాలు ఏర్పాటులు, బార్కేడింగ్ మరియు క్యూలైన్లు ఏర్పాటు, అన్న ప్రసాద విభాగం ద్వారా భక్తులకు ఫలహారాలు ఏర్పాట్లు, సేవా వాలంటీర్ ఏర్పాటు ఉద్యోగులకు ప్రత్యేక విధులు, పారిశుధ్య నిర్వహణ, వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. త్వరలోనే వివిధ డిపార్ట్మెంట్ల వారిచే కోఆర్డినేషన్ మీటింగు ఏర్పాటు చేసి, తగు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని ఈవో తెలియజేశారు.

# నేటి నుంచి 2వ విడత చందన దీక్ష ప్రారంభం



దీక్షా స్వాములకు మాలలను అందించిన ఈవో త్రినాధరావు





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబరు 12 :** శ్రీ వరహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో నేటి నుంచి స్వామివారి 2వ విడత చందన దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంద్ర త్రినాధరావు, ప్రధానార్చకులు, అర్చక బృందము, వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో ఏఈఓ ఆనంద్ కుమార్, పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు, పిఆర్ఓ నాయుడు, ఆలయ సిబ్బంది స్వామివారి సన్నిధి నుండి స్వామి వారి మాడ వీధులలో ఊరేగింపుగా ప్రదక్షణ చేసి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు చందనమాల కార్యక్రమానికి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సుమారు 600 మంది పైగా స్వామి వారి భక్తులకు చందన మాలాధారణ. అనంతరము విశేష పూజలు నిర్వహించారు.

